NELLORE

దిశ

DISHA ..towards truth

www.dishadaily.com తెలుగు దినపత్రిక

## టీడీపీలో చేరికలు

**దిశ, నెల్లూరు రూరల్:** రూరల్ పరిధిలోని బుజబుజ నెల్లూరులో శుక్రవారం మాజీ ఎంపీటీసీ, వైసీపీ నాయకులు బోన బోయిన శేషు యాదవ్, వారి మిత్ర బృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. గొల్ల వీధిలో జరిగిన ఈ కార్యక్రమంలో వారందరికీ శ్రీధర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బద్దె పూడి నరసింహగిరి, జెన్నీ రమణయ్య, పికిలం నరేష్, నగళ్ళ రామకృష్ణ యాదవ్, దూడల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## పర్మినెం

**దిశ, కందుకూరు:**
కందుకూరు ము
పనిచేస్తున్న పారి
కులను పర్మినెంట
సీఐటీయూ అధ్య
కార్యాలయ మేనే
పత్రం అందజేశా
కార్యక్రమంలో
వర్కర్స్ యూని
అధ్యక్షుడు ఎస్కే
వెంకట్రావు, కారి
నాయకులు శేష
క్కల రమణమ్మ
రులు పాల్గొన్నార

facebook.com/dishatelugunews | twitter.com/dishatelugu | instagram.com/dishatelu

## ఇష్టారాజ్యం!

- వేళకు రాని తహసీల్దారు కార్యాలయం సిబ్బంది
- ఉదయం 11 గంటలైనా ఖాళీగా కుర్చీలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**దిశ, గూడూరు :** తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ చిల్లకూరు మండల తహసీల్దారు కార్యాలయం సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల అవుతున్న కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తహసీల్దారు

# సహకార రంగంలో మల్టీ పర్పస్ గిడ్డంగులు

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**దిశ, నెల్లూరుసిటీ** : సహకార రంగంలో మల్టీ పర్పస్ గిడ్డంగులను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. నెల్లూరులోని టౌన్ హాల్లో శుక్రవారం సహకార సంఘాల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. సహకార రంగం కునారిల్లుతున్న నేపథ్యంలో వాటిని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కాకాణి అన్నారు. సహకార సంఘాల బలోపేతానికి వైద్యనాథన్ కమిషన్ ఏర్పాటు చేసి ఆ సిఫారసులను అమలు చేసిన ఘనత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ప్రాథమిక సహకార సంఘాల్లో మరింతగా ఫైనాన్షియల్ వ్యవహారాలను చూసుకునేందుకు పీఏసీఎస్ అధ్యక్షులతో పాటు బ్యాంకింగ్ అకౌంటింగ్ రంగంలో నిష్ణాతులైన వారిని కూడా సభ్యులుగా చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 13 సహకార బ్యాంకుల్లో మొత్తం 12 బ్యాంకులు అభివృద్ధి పథంలో ఉన్నాయని వివరించారు.




సదస్సులో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి